

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





మంగళవారం, ఫిబ్రవరి 24, 2026 | పేజీలు: 7


## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర

# ఎంతో కీలకం

### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్




గద్వాల ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి ప్రతినిధి)గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడానికి సర్పంచులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ లో సోమవారం ఐజ,రాజోలి,అలంపూర్, ఎర్రవల్లి,ఇటిక్యాల, మానవపాడు మండలాల

- మిగతా 2లో..

## ప్రశాంతంగా ముగిసిన సీఎం కప్ రాష్ట్రస్థాయి

# కబడ్డీ పోటీలు

**పురుషుల జట్టు విజేత వనపర్తి, మహిళల జట్టు విజేత గద్వాల**

**విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి**




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి కి క్రీడాకారులు ఎదగడానికి సీఎం కప్ క్రీడలు దోహదపడుతుంది. సీఎం కప్ రెండవ ఎడిషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు మక్తల్ పట్టణంలో ప్రశాంతంగా ముగిసాయి.గత శుక్రవారం ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో 33 జిల్లాల నుండి 66 టీంలు

- మిగతా 2లో..

## పీఎం శ్రీ పాఠశాలలపై

# కేంద్రం సమీక్ష

**-లోపాల సవరణకు ఆదేశాలు**

**-విద్యా నాణ్యత పెంపుకు తక్షణ చర్యలు తీసుకుంటాం**

**-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**




2 లో

## పదో తరగతి పరీక్షలకు

# సమగ్ర ఏర్పాట్లు

-పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

-పారదర్శకంగా పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు

-10వ తరగతి పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



2 లో

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకం

సర్పంచులకు ఐదు రోజులపాటు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్న అన్ని అంశాలను నూతనంగా ఎన్నికైన సర్పంచులు తెలుసుకొని అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామస్థాయిలో ఉండే వివిధ ప్రభుత్వ శాఖల వ్యవస్థలపై పూర్తి అవగాహన అవసరమన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం,విద్యుత్,విద్య, ఆరోగ్యం,తదితర ప్రధాన విషయాల్లో బాధ్యత వహించే అధికారులు,సిబ్బంది గురించి తెలుసుకొని తమ తమ గ్రామపంచాయతీలలో ఆయా వ్యవస్థలు సక్రమంగా పనిచేసేందుకు సర్పంచులు బాధ్యత వహించాలన్నారు. ప్రధానంగా పంచాయతీ కార్యదర్శుల విధులు తెలుసుకొని,వారిని సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధిలో ముందుకెళ్లాలన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా సర్పంచులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు ప్రతిరోజు పాల్గొని గ్రామ పాలనపై పట్టు సాధించాలని ఆకాంక్షించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 99 మంది సర్పంచులు పాల్గొంటున్న సందర్భంగా సుమారు రెండు లక్షల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సి వస్తున్నందున శిక్షణను పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతి శనివారం ఉదయం 10:00 నుంచి



11:00 గంటల మధ్యన ప్రత్యేకంగా సర్పంచులు తనను కలిసి తమ గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి పై మాట్లాడడానికి అవకాశం కల్పించామన్నారు.గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న సర్పంచులు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, బెటాలియన్ కమాండెంట్ జయరాజు,నరేందర్ రెడ్డి, డిపిఓ శ్రీకాంత్,డిఎల్ పిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవోలు,ఎంపీవోలు, శిక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలలపై కేంద్రం సమీక్ష

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో అమలవుతున్న పీఎం శ్రీ పాఠశాలల పనితీరుపై కేంద్ర నోడల్ అధికారి, ప్రత్యేక పరిశీలకురాలు ఫరీదా మహమూద్ నాయక్ సమీక్ష నిర్వహించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమక్షంలో జిల్లాలోని 26 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశమై పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం శ్రీ పాఠశాలల్లో అమలవుతున్న అన్ని కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యాబోధన నాణ్యత పెంపు దిశగా ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. కేంద్ర పరిశీలకురాలు సూచించిన లోపాలపై తక్షణ చర్యలు తీసుకుని సవరించనున్నట్లు హామీ ఇచ్చారు.సమీక్షకు ముందు అకాడమిక్ మానిటరింగ్ అధికారి డి. శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం కింద అమలవుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల విద్యా నాణ్యత పెంపు కోసం కళలు, హస్తకళల ప్రోత్సాహం, సైన్స్-గణిత వర్గాలు, బాలల భద్రత చర్యలు, పరిశ్రమల సందర్శనలు, ప్రశ్నోత్తర పోటీలు, వృత్తి విద్య సామగ్రి కొనుగోలు, క్రీడా కార్యక్రమాలు, వార్షిక క్రీడోత్సవాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్, సామాజిక-భావోద్వేగ అభ్యాస కార్యక్రమాలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం చర్యలు, విద్యలో వెనుకబడిన విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ఆధారిత అభ్యాస విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.కేంద్ర పరిశీలకురాలు ఫరీదా మహమూద్ నాయక్ మాట్లాడుతూ, తన సందర్శనలో కొన్ని పాఠశాలల్లో లోపాలు గుర్తించినట్లు వెల్లడించారు. కొన్ని చోట్ల సరైన మరుగుదొడ్లు, ఓవర్‌హెడ్ నీటి ట్యాంకులు లేకపోవడం, చేతులు కడుక్కునే విధానం సమగ్రంగా అమలు కాకపోవడం, బాలికల మరుగుదొడ్లలో డస్ట్‌బిన్లు లేకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. గ్రంథాలయాల్లో ప్రేరణాత్మక పుస్తకాల కొరత, తనిఖీ సూచనల రికార్డుల నిర్వహణలో లోపాలు, విద్యార్థుల ఆరోగ్య పరీక్ష వివరాల నిర్వహణలో నిర్లక్ష్యం, పాఠశాల నిర్వహణ కమిటీ సమావేశాల నమోదు లోపాలు, ఖర్చుల బిల్లుల ధృవీకరణలో అసంపూర్ణత వంటి అంశాలను సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులతో సంభాషిస్తూ పథకం అమలు తరువాత వచ్చిన మార్పులపై ప్రశ్నించగా, విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, అభ్యాసంపై ఆసక్తి, ఉత్సాహం పెరిగిందని తెలిపారు. క్రీడల్లో జాతీయ స్థాయి వరకు విద్యార్థులు ఎదిగారని, సైన్స్-గణిత అంశాల్లో అవగాహన మెరుగుపడిందని, పదో తరగతి ఫలితాల్లో పురోగతి సాధించామని వివరించారు.కలెక్టర్ స్పందిస్తూ సూచించిన లోపాలను వెంటనే సరిదిద్దే చర్యలు చేపడతామని తెలిపారు. బోధనా నాణ్యతను మరింత మెరుగుపరచడం, డిజిటల్ బోర్డుల వినియోగంలో ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం వేసవిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రత్యేకాధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంఈఓలు తరచూ పాఠశాలలను సందర్శిస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఈఓ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సమన్వయ అధికారి ఎ.డి. జనార్ధన్ రావు, రాష్ట్ర సిఎంఓ సచ్చిదానంద రెడ్డి, ఏఎంఓ డి. శ్రీనివాస్, జీసీడీఓ అస్రా ఖాద్రి, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



సుమారు 1200 మంది క్రీడాకారులు,కోచ్ లు,వారి సహాయకులు పాల్గొన్నారు.నేటి ముగింపు కార్యక్రమంలో మంత్రి డా.వాకిటి శ్రీహరి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన జిల్లా క్రీడశాఖ అధికారి శెట్టి వెంకటేష్ ను,పిడి విష్ణు,పి ఈ టి రాఘవేందర్ లను అభినందించారు ,మక్తల్ పట్టణంలో త్వరలో 25 కోట్లతో స్టేడియం పనులు ప్రారంభమవుతాయని అది పూర్తి అయితే ఇక్కడ జాతీయస్థాయి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. నేడు ఉదయం పురుషుల,మహిళల జట్ల ఫైనల్ మ్యాచ్ లు హోరాహోరీగా జరిగాయి.మహిళల విభాగంలో గద్వాల జట్టు వర్సెస్ రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 36-31 పాయింట్ల తేడాతో గద్వాల విజేతగా నిలిచింది,మూడవ స్తానం కోసం కరీంనగర్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 37-18 పోయింట్ల తేడాతో కరీంనగర్ మూడవ స్థానం కైవసం చేసుకుంది.

పురుషుల విభాగంలో వనపర్తి జట్టు రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 39-16 పాయింట్ల తేడాతో వనపర్తి జట్టు విజయం సాధించి మొదటిస్థానం లో నిలిచింది. మూడవ స్థానం కోసం జరిగిన పోటీలో గద్వాల జట్టు వర్సెస్ మేడ్చల్ జట్ల మధ్య జరిగిన పోరులో 39-32 పోయింట్ల తేడాతో గద్వాల జట్టు మూడవ స్థానం కైవసం చేసుకుంది. విజేతలకు బహుమతులతో పాటు మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు ఒక లక్ష,రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 75 వేలు,మూడవ స్థానంలో నిలిచిన జట్టుకు 50వేల రూపాయలు అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి శెట్టి వెంకటేష్,జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస, వైస్ ఛైర్మన్ శైవి రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య,చంద్రకాంత్ గౌడ్,నీల గౌడ్,రహీం పటేల్,కట్ట సురేష్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని పిడి,పిఈటి లు నాయకులు, కార్యకర్తలు వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.




## పదో తరగతి పరీక్షలకు సమగ్ర ఏర్పాట్లు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

మార్చి 14 నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో విద్య, పోలీస్, రెవిన్యూ, వైద్య ఆరోగ్య, తపాలా, విద్యుత్, ఆర్టీసీ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం తొలిసారిగా ప్రతి పరీక్షకు మధ్య నాలుగు రోజుల వ్యవధి ఉండటం విద్యార్థులకు మంచి అవకాశమని పేర్కొన్నారు. ఈ విరామాన్ని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు అవసరమైన విద్యా మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. పదో తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16, వరకునిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలుజరుగనున్నాయని వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 10,683 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, అందులో 5,264 మంది బాలురు, 5,394 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలోని 257 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల మరియు ఇతర మాధ్యమాల పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు వివరించారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, తిరిగి పరీక్షా కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్‌కు పరీక్షా సామగ్రి తరలింపులో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖను సూచించారు. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు, జవాబు పత్రాలను భద్రంగా తరలించేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

# కొంగ నక్క శాస్త్రం మాదిరిగా ఇప్పుడు నడుస్తున్న వ్యవస్థ





**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి**

తెలంగాణలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను చూస్తుంటే రోజురోజుకు రాజకీయాలు దిగజారిపోతున్నాయి, అందులో భాగంగా గ్రామస్థాయి నుండి రాజకీయాలు చేసే ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు ప్రజలపై చూపిస్తున్న ప్రేమను, ప్రజలు ప్రజా నాయకుడు పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని గ్రామాలలో ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. పండగలు వస్తే కొత్త అంగీలు కుట్టించుకొని తొడుక్కున్నట్లు ఐదేళ్లకోసారి ఓట్లు వచ్చినప్పుడు మాత్రం పార్టీల కలువలు మారుస్తున్న ప్రజాప్రతినిధులు. నాయకుడి కొరకు గ్రామాలలో ఫ్లెక్సీలు బ్యానర్లు జిందాబాద్లు మాత్రం కార్యకర్తలు, నాయకులకు జేజేలు పలుకుతూ ప్రజలను గేదరించేసి మీటింగుల సభలకు తీసుకు వచ్చేది కార్యకర్తలు చివరికి పార్టీలో కార్యకర్తలకు ఏ మూలన గుర్తింపు స్థానం లేక దిగులుతో దిగ జారి దిగజారిపోతున్న కార్యకర్తలు. ప్రభుత్వాలు మారినా పాలకవర్గాలు మారిన గ్రామాలలో ప్రజల బ్రతుకులను మార్చే నాథుడే లేడు అని ప్రజల ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తామని ప్రభుత్వాలు చెపుతుంది కానీ రాజకీయ నాయకులు చెప్పిన చివరికి ప్రజలకు చూపించేది మాత్రము కొంగ నక్క శాస్త్ర మాదిరిగా ఉన్నది. ఒక నక్క ఒక కొంగ గొప్ప స్నేహితులుగా కలిసి జీవిస్తూ ఉండేవి జిత్తుల మారి నక్కకు బద్ధకము ఎక్కువ అందువలన వేటాడడం తక్కువ అయితే కొంగ మా స్నేహితుడు అనే అనే అలుసలతో చెరువులో చేపలను తీసి బయటికి విసిరేసేది వాటిని గబగబా తిని కడుపు ఆకలి తీర్చుకునేది అలా కొన్ని రోజులు ఇద్దరి మధ్యన స్నేహము కొనసాగింది. ఒకరోజు నొక్క కొంగను కొంగ రాజా నువ్వు ఇంత నాకు సహాయం చేసిన కడుపు నింపుతున్నావు కదా నీకు నేను ఏదో ఒకటి చేసి నీ రుణం తీర్చుకోవాలని అనుకుంటున్నాను మిత్రమా నువ్వు ఒక రోజు మా ఇంటికి వస్తే నేను నీకు విందు ఏర్పాటు చేస్తాను కడుపు నిండా భోజనం పెట్టి పంపిస్తాను మీరు మా ఇంటికి అతిథిగా రండి అని ఆహ్వానిస్తాది నక్క, అయితే కొంగ ఓకే మిత్రమా అలాగే వస్తానని చెప్తది మరుసటి రోజున కొంగ బయలుదేరి నక్క ఇంటి దగ్గరికి వస్తది అయితే లోపల పాయసం ఉమగుమలాడిపోతున్నావా వాసన వస్తున్న దానిని చూసి కొంగ ఎంతో సంతోషిస్తారు ఈరోజు మా మిత్రమా నా కొరకు ఈరోజు మా మిత్రుడు నా కోసం పాయసం గుమగుమలాడించి వండిస్తున్నందుకు కృతజ్ఞతలుగా మనసులో అనుకుంటది. అప్పుడే అక్క ఇంటి తలుపులు కొంగ కొడుతది శబ్దాన్ని గమనించిన నక్క గబగబ వచ్చి రా మిత్రమా అని కొంగను లోపలికి ఆహ్వానిస్తది, తర్వాత మిత్రమా ఇక్కడనే ఉండు పాయసం తీసుకొస్తే ఇద్దరం భోజనం చేద్దామని చెప్పు అయితే పాయసం తెస్తున్న సమయంలో నక్కకు ఒక ఆలోచన వస్తది. వండిన పాయసం మొత్తము కొంగ తిని పోతే నాకు ఏముంటుంది అని దురాశతో కొంగ ముక్కు పెద్దగా ఉండడం వలన పళ్లెంలో పాము పోసుకొని నక్క వస్తది. మిత్రమా భోజనం చెయ్యి అని కొంగకు చెబుతుంది కానీ కొంగ తినాలి అనుకుంటే పళ్లెంలో ఆ విషయము నోట్లకు రాలేకపో తున్నారు చాలా ఇబ్బంది పడుతోంది కొంగ, మిత్రమా భోజనం చెయ్యి అని మల్ల కొంగకు చెబుతుంది కొంగ మాత్రం అన్ని పనికి పల్లె ల్లో మూతి పెడితే అందడం లేదు. అది చూసిన లెక్క మిత్రమా అలా కాదు తినేది అని కొంగుకు పెట్టిన పాయసాన్ని కూడా నక్క తింటుంది. జిత్తుల మారి నక్క తెలివితేటలు గమనించిన కొంగ కు ఒక ఆలోచన వచ్చింది, నక్క మిత్రమా నువ్వు మా ఇంటికి వస్తే నీకు ఇష్టమైన చేపల పులుసు చేసి పెడతాను రా మిత్రమా అని అక్కకు కొంగ చెప్పింది అలాగే మిత్రమా అని నక్క అన్నది. మనసటి రోజు నక్క కొంగ ఇంటికి బయలుదేరి చేపల పులుసు ఇంట్లో నుంచి వస్తున్నారు గమనించిన నక్క తొందరగా పోయి చాపల పులుసు తినాలి మిత్రమా పెట్టేది అని ఆలోచన చేసి కొంగ ఇంటి తలుపులు తట్టింది. కొంగ ఒక మట్టి పూజ లో చాపల పులుసు పోసి నక్కకు తీసుకు వచ్చింది మిత్రమా భోజనం చెయ్యి అని నక్కకు చెప్పింది కొంగ అయితే పూజ బుడ్డి తలకాయ చిన్నగా ఉండడం లోతుగా ఉండడం వలన నక్క తలకాయ అందులో పట్టడం లేదు చాపల పులుసు తినడం లేదు. అది చూసిన కొంగ చెయ్యి అని చెప్పిన నక్క మాత్రం తినడానికి ప్రయత్నం చేస్తుంటే నోట్లోకి చేపల పులుసు రాలేకపోతోంది. అప్పుడే నక్కకు అర్థమైంది నేను మా ఇంటికి పిలిచి కొంగకు పాయసం పెట్టలేనందున కొంగ నాకు ఇచ్చిన బుద్ధి చెప్పింది అని మనసులో అనుకోని బయలుదేరిన నక్క. నక్క కొంగ శాస్త్రం మాదిరిగా ఇప్పుడు ఉన్న ఈ వ్యవస్థ పరిస్థితి ఆలోచించండి.

# ఆటో డ్రైవర్ కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ కార్మికులను ఆదుకోవాలి

## ఏఐటీయూసీ డిమాండ్

**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో సింగోటం లోకల్ ఆటో యూనియన్ ఏఐటీయూసీ ఆటో యూనియన్ కి రావడం జరిగింది,

అనంతరం ఏఐటియుసి ఆటో యూనియన్ జెండా సింగోటం గ్రామ సర్పంచ్ ఇదన్న గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది,

ఏఐటియుసి ఆటో యూనియన్ సభ్యత్వం ఏఐటీయూసీ మాజీ జిల్లా అధ్యక్షులు తప్పెట కిరణ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది,సింగోటం గ్రామ ఆటో యూనియన్ కార్మికుల ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ సింగోటం గ్రామ సర్పంచ్ ఇదన్న గౌడు, మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 తేదీన ఏఐటీయూసీ ఆవిర్భవించింది భారతదేశానికి స్వతంత్రం పూర్వం స్వతంత్రం కోసం ఎన్నో సమరసిరా పోరాటాలు చేసిందని అనేక కార్మిక హక్కులను సాధించడానికి ఎంతో మంది ప్రాణాలను బలిగొన్నది ఏఐటీయూసీ సంఘం సమాన పనికి సమాన వేతనం ఆనాడు ఎన్నో కార్మిక చట్టాలను సాధించిపెట్టిన ఘనత ఏఐటియుసి కే దక్కిందని అన్నారు, 44 కార్మిక చట్టాలను ఆనాడు సాధిస్తే ఈనాడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం 4 కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల చట్టాల హక్కులను కాలరాస్తుందని అన్నారు, ఏఐటీయూసీ ఆవిర్భవించిన వాటి నుంచి నేటి వరకు పోరాటం ద్వారా కార్మికులకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పింది, సంఘం లను పెట్టే హక్కును తీసుకొచ్చిన ఘనత దక్కిందన్నారు, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 2005 సమాచారకు చట్టాన్ని, పిఎఫ్ చట్టాన్ని, అనేక చట్టాలను సాధించిన చరిత్ర ఏఐటీయూసీకి దక్కింది అని అన్నారు,

ఆటో కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు కార్పొరేషన్ ద్వారా ఆటోలు ఇచ్చి నెలవారీ కంతులుగా సబ్సిడీ రూపంలో చెల్లించుకునే విధంగా సౌకర్యం వెసులుబాటు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవిస్తున్నాము, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు నెలకు 12 వేల రూపాయలు ఆటో కార్మికుల అకౌంట్లో వేయాలని

అదేవిధంగా జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు,కార్యక్రమంలో ఏఐటియుసి సింగోటం ఆటో యూనియన్ గ్రామ అధ్యక్షుడు రాసాల వేణు సింగోటం గ్రామ మాజీ సర్పంచ్లు ఆర్ ఇందిరమ్మ, లాలి, కృష్ణ, సింగోటం గ్రామ ఉపసర్పంచి సాయి కృష్ణ గౌడ్ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



## ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో కేటి దొడ్డి తహసీల్దార్ కరుణాకర్‌కు ఘన సన్మానం



**కే టి దొడ్డి ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి)**

కేటీ దొడ్డి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కరుణాకర్‌ను మండల ఎం ఆర్ పి ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో భూభారతి,ఇతర భూముల సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు. దీనికి స్పందించిన తహసీల్దార్ కరుణాకర్ మాట్లాడుతూ,తమ కార్యాలయానికి వచ్చే ప్రతి సమస్యను ఆలస్యం చేయకుండా,సమయానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్,ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జ్ గువ్వలదిన్నె జంబయ్య,సీనియర్ నాయకులు తాయప్ప, దిండప్ప,దేవదాసు,కె. నర్సింలు,సి. నర్సింలు,మాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపు లీకేజీని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి



**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

కోల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం19వ వార్డు కౌన్సిలర్ లహరి వేణుగోపాల్ గౌడ్. మున్సిపాలిటీ పరిధిలో19 వ వార్డులో బండయ్య గుట్ట రోడ్డులో మిషన్ భగీరథ పైపు లీకేజీలను మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం 19వ వార్డు కౌన్సిలర్ లహరి వేణుగోపాల్ గౌడ్ పరిశీలించారు ఈ పైపులను మార్చి పనులు పూర్తి చేయాలని మునిసిపల్ అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ గౌడ్, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ కుమార్ గౌడ్, రమేష్ ముదిరాజ్, సంతోష్, మధు, తులసిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఆల్ ఇండియా చెస్ పోటీలకు కొల్లాపూర్ పి జి కాలేజ్ విద్యార్థి ఎంపిక




**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు కొల్లాపూర్ పీజీ కళాశాలలో ఎంపిక ద్వితీయ సంవత్సరం విద్యార్థి నల్లవెల్లి శివరాజ్ చెస్ క్రీడాకారుడిగా ఎంపికైనట్లు పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. మార్క్ పోలోనియస్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరుగు సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాలమూరు విశ్వవిద్యాలయం తరఫున పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల సిబ్బంది మరియు అధ్యాపకులు, విద్యార్థులు శివరాజును అభినందించారు

# ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇచ్చి మామిడి తోట రైతులను కౌలు రైతులను ఆదుకోవాలి

**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది.మామిడి తోటల రైతులను మరియు మామిడి తోటల కౌలు రైతుల మామిడి తోటలకు వివిధ రకాల తెగుళ్ల మూలంగా నష్టపోయిన కౌలు రైతు మామిడి తోటను సోమవారం రోజు పరిశీలించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బి రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ప్రధానంగా కొల్లాపూర్ నియోజక వర్గ గ్రామాలలో మామిడి తోటల రైతులు మరియు మామిడి తోటల కౌలు తీసుకున్న రైతులు ఎకరాకు ప్రతి సంవత్సరము అరవై వేల రూపాయల పైబడి పెట్టిన పెట్టుబడిని, మరియు రాబడి రాక నష్టపోతున్నారు. రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల నుండి రెండు పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన కొనసాగినా, ఏ ప్రభుత్వం కూడా ఈ నాలుగు సంవత్సరాలలో మామిడి రైతులను మరియు మామిడి తోటల కౌలు రైతులను ఇప్పటికీ నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోలేదు మామిడి తోట రైతులు అంటే ప్రభుత్వాలకు సంబంధం లేని విధంగా ఆ రైతులను చూస్తా ఉన్నారు.మామిడి తోటల మూలంగా తోట యజమాని, కౌలు రైతు, కూలీలు, ట్రాన్స్పోర్ట్ వాహనదారులు, మార్కెట్ ఏజెంట్లు, చిన్న, పెద్ద వ్యాపారస్తులు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు టాక్స్ రూపంలో వస్తున్న ఆదాయాలతో లాభ పడుతున్నా మరియు మామిడి చెట్ల వలన పచ్చదనము మరియు ఆక్సిజన్ ఇస్తున్నా, పాలకులు మాత్రం రైతులను మరియు కౌలు రైతులను గాలికి వదిలేసి, నష్టపోతున్నా కూడా పట్టించుకోవడం లేదు. మామిడి తోటలకు సంవత్సరం, సంవత్సరము రకరకాల తెగుళ్ల సంఖ్య పెరుగుతుంది, దీన్ని ఆసరా చేసుకుని పెస్టిసైడ్స్ ఉత్పత్తి యజమాన్యం రకరకాల పెస్టిసైడ్స్ ను మార్కెట్లోకి తెచ్చి కోటానుకోట్ల రూపాయలను ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నారు మామిడి రైతులు మరియు కౌలు రైతులు మాత్రం కోట్ల రూపాయల అప్పులకు గురవుతున్నారు.రైతుల నష్టపోతే పెట్టుబడిదారీ వారు ఆదాయాన్ని పొందుతున్నారు.ఈ సంవత్సరం మామిడి చెట్లు విపరీతంగా పూతలు పూసినా



నల్లి తెగులు, పురుగు, తేనె మంచు,బూడిది తెగులు, వైరస్ వగైరా తెగుళ్లు చెట్టును ముట్టడి చేసి రైతును ఉరితాడును ఎక్కించే విధంగా నేటి పరిస్థితి కొల్లాపూర్ నియోజక వర్గ గ్రామాలలో నెలకొని ఉంది దీని మూలంగా మామిడి రైతు మరియు కౌలు రైతు దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు.రైతు యొక్క ఇతర పంటలు ఏ విధంగా అయితే నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందో అదేవిధంగా మామిడి తోటల రైతులను కూడా తప్పనిసరిగా ఎకరాకు కనీసం లక్ష రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. లేనియెడల గ్రామ గ్రామానా ఉన్న మామిడి రైతులు మరియు కౌలు రైతులను సమీకరించి ప్రభుత్వం పై నష్టపరిహారం కోసం వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమం చేస్తామని ఈ సందర్భంగా పాలక ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర క్యాబినెట్ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ మౌలాలి (సంగనేనిపల్లి గ్రామం మాజీ సర్పంచ్) ఎండి మహబూబ్ పాషా మరియు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బి రామచంద్రయ్య గౌడ్ కౌలు రైతు బీసన్న మరియు రైతు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# భార్య భర్తల మధ్య గొడవ

## వివాహమైన మూడవ రోజే ఉరేసుకొని మృతి చెందిన భర్త

## 8 మంది పై కేసు నమోదు



**నర్వ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఒక నవ దంపతుల కుటుంబంలో భార్య భర్తల మధ్య గొడవ జరిగి చెట్టుకు ఉరేసుకొని నవ వరుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకున్నది, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి, నర్వ గ్రామానికి చెందిన చాకలి రవి 25 కు కర్నూలు పట్టణానికి చెందిన సందే అనే అమ్మాయితో నవ దంపతులకు ఈనెల 20న పెద్దల సమక్షంలో నరువలో వివాహం జరిగింది, పెళ్లి అయిన మూడవరోజు కాళ్లకు పారాణి ఆరకముందే రాత్రి భార్య భర్తల మధ్య గొడవ. జరిగింది ఈ విషయంపై మృతుని భార్య సందే తన తల్లిదండ్రులకు తెలపగా సంధ్య కుటుంబ సభ్యులు, వచ్చి మృతుడు రవి ని బెదిరింపులకు గురిచేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో మనస్థాపానికి గురైన రవి సోమవారము ఉదయము తన పొలం దగ్గరికి వెళ్లి చెట్టుకి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు తెలిపారు, మృతుడు రవి బంధువులు ఫిర్యాదు మేరకు, 8 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు, శవాన్ని పోస్టుమాస్టర్ అనంతరం బంధువులకు అప్పగించినట్లు తెలిపారు

# ఎస్సై చేతుల మీదుగా స్వేరో వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ




**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

కోడేరు మండల పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌స్వేరో వార్షిక క్యాలెండర్‌ను సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై వేణుగోపాల్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను విడుదల చేశారు.ఎస్సై వేణుగోపాల్ మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో విద్యార్థులు స్వేరో ఆశయాలను ప్రతి ఇంటికీ ప్రతి గడపకు చేరవేయాలని స్వేరో సభ్యులకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారత విద్యా అభివృద్ధి సామాజిక న్యాయం కోసం స్వేరో ఉద్యమం నిరంతరం కృషి చేయాలని స్వేరో విద్యార్థులకు వివరించారు.ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో . స్వేరో అసెంబ్లీ ఇన్చార్జి ,ఎల్లపోగు చింటూ,కోడేరు మండల లిటిల్ సోల్జర్స్ యూత్ శ్రీకాంత్,బాలకృష్ణ,సాయిబాబు,స్వేరో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పసిబిడ్డను హత్య చేసిన అగ్రకుల దురంహాం కారులను వెంటనే అరెస్టు చేయాలి

## ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు ఫైల్ చేసి బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు

**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో జిల్లా పరిషత్ ఆపోజిట్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కే.యూ.పి.ఎస్. ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు.నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత దారుణంగా కాలితో తన్ని హత్య చేసిన అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం తో పాటు హత్య నేరం కింద కేసు నమోదు చేసి నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర దేశంలో నేటికీ దళిత గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాల మీద దాడులు హత్యలు, అత్యాచారాలు సాంఘిక బహిష్కరణలు జరుగుతున్నాయని పండుగలు ఉత్సవాలలో కులవృక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య విద్వేషం సృష్టించి దేవుని దగ్గర అందరం



సమానం కాదని ఈ సంఘటన నిరూపిస్తుంది. ఈ ఘటనలో బాధితులపై కేసు పెట్టి బాధ్యులను అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటు. పోలీసులు హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దుండగులపై అత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టి దుండగులను అరెస్టు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. కార్య క్రమం లో రైతు సంఘం నాయకులు ఏల్ల గౌడ్ శ్రీనివాసులు రాముడు చందు గోవిందమ్మ చెన్నమ్మ అమ్ములమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి

**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం మరియు 19 వ వార్డు కౌన్సిలర్ కాటమోని లహరి వేణుగోపాల్ గౌడ్.పట్టణ మునిసిపల్ పరిధిలో ఉన్న 19వ వార్డుల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మరియు 19వ వార్డు కౌన్సిలర్ కాటమోని లహరి వేణుగోపాల్ గౌడ్ ఈ సందర్భంగామాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంఎల్లప్పుడు నిరుపేదల సంక్షేమం మరియు వార్డు అభివృద్ధి కొరకు పనిచేస్తుందని అందులో భాగంగానే నిజమైన లబ్ధిదారులకు పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయసహకారంతో 19వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇండ్లు మంజూరు కావడంతో అట్టి పనులను పరిశీలించిన పట్టణ మున్సిపల్ బృందం. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, రమేష్ ముదిరాజ్, సంతోష్, కృష్ణ యాదవ్, మధు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 29 ఫిర్యాదులు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 29 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ





**గద్వాల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):** పౌరులు తమ హక్కులు కాపాడుకునేందుకు,అన్ని రకాల వేధింపుల నుంచి బయటపడడానికి ఉన్న వివిధ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు.జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన పోస్(ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్)-2013 చట్టంపై సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,పోస్ చట్టం 2013లో వచ్చినప్పటికీ సమాజంలో నేటికీ మహిళలపై వేధింపులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.లైంగిక వేధింపుల బారిన పడిన బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసినప్పుడే వేధింపులకు పాల్పడిన వారికి శిక్షలు పడి భవిష్యత్తులో ఎవరు కూడా అలాంటి తప్పులు చేయకుండా ఉంటారన్నారు.చట్టం సమర్ధవంతంగా అమలు కావడానికి ఉద్దేశించిన వివిధ కమిటీలను సమర్ధవంతంగా పనిచేసేలా రూపొందించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు.అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ,నైతిక విలువల గురించి నీతులు చెప్పడమే కాదు వాటిని మనం పాటించినప్పుడే సమాజంలో ప్రతి ఒక్కరూ సంస్కారవంతమైన జీవనాన్ని గడపడానికి అవకాశం ఉంటుందన్నారు.మన ప్రవర్తన,చేసే ప్రతి పని మంచిదై ఉండి భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతంగా ఉండాలని పేర్కొన్నారు.ప్రస్తుతం పిల్లలు,యువతకు మనం ఏమైనా మంచి విషయాలు చెప్పినప్పుడు కొందరు వినడం లేదంటే అందుకు గల కారణాలపై విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.చెడు మార్గాన్ని ఎంచుకున్నప్పుడు కలిగే పరిణామాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని జాగ్రత్తగా ఉంటే ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించిన వాళ్ళమవుతామని తెలిపారు.మహిళల సంక్షేమానికి ఉద్దేశించిన చట్టాలపై విస్తృతమైన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.పోస్ చట్టం కట్టుదిట్టంగా అమలు కావడానికి సహకరించేందుకు ఏర్పాటు చేస్తున్న కమిటీలు నిబద్ధతతో పనిచేస్తూ ముందుకెళ్లాలన్నారు.మహిళలపై లైంగిక వేధింపులను సమూలంగా నిర్మూలించేందుకు కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు పిలుపునిచ్చారు.అనంతరం పోస్ చట్టం - 2013 పై రూపొందించిన గోడ పత్రికలను ముఖ్య అతిధులు పలువురు జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద,ఇతర జిల్లా అధికారులు,వివిధ మండలాల తహసిల్దార్లు,వివిధ శాఖల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం



**గద్వాల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):** సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యల దిశగా,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువాయే దిశగా పనిచేయాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.ఆదివారం గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించడశీ జరిగింది.అనంతరం పిర్యాదుదారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు, ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.ఆదివారం వచ్చిన ఫిర్యాదులలో భూవివాదాలకు సంబంధించి 03, గొడవలకు సంబంధించి 03,డబ్బులు తీసుకుని మోసం చేయడంకు సంబంధించి 01,ఇతర అంశాలకు సంబంధించి 03 ఫిర్యాదులు రావడం జరిగింది.

# ప్రజా సమస్యలకు ప్రాధాన్యం

**- ప్రజావాణికి 87 వినతులు**

**-ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోము**

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 87 ఫిర్యాదులు అందాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, ఆర్డీఓ నవీన్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని ప్రాధాన్యతగా పరిగణించి, పెండింగ్‌లో ఉంచకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, సమయపాలనతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని..పెంపొందించుకోవాలి

## డీఈఓ రమేష్ కుమార్




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే.. శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకుని తమ చుట్టూ జరుగుతున్న విషయాలను పరిశోధనా దృష్టితో పరిశీలించాల్సిన అవసరం ఉందని డీఈఓ, రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నాగర్కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించినభౌతిక--రసాయన శాస్త్ర జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్‌ను వినోదానికి మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునే సాధనంగాఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఖాన్ అకాడమీ గూగుల్ యూట్యూబ్ వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవచ్చని చెప్పారు.జిల్లా స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ముగ్గురు విద్యార్థులను డీఈఓ మెమెంటోలు మరియు నగదు బహుమతులతో సత్కరించారు. జడ్పిహెచ్ఎస్ శిరిసవాడకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దీక్షిత మొదటి స్థానం సాధించగా, అదే పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ రెండవ స్థానం పొందారు. జెడ్పిహెచ్ఎస్ బల్మూరు పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కిరణ్ సాగర్ మూడవ స్థానం సాధించారు.విద్యార్థులకు జ్ఞాపికలను వాసవి క్లబ్, వనిత క్లబ్ నాగర్‌కర్నూల్ అధ్యక్షులు శంభో శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భాస్కర్ రెడ్డి, ఎఫ్‌పిఎస్‌టిడి జిల్లా అధ్యక్షులు ఎం. నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ సాగుతో రైతులకు లాభ దయకం

**ఎర్రవల్లి/ఇటిక్యాల (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి23:** ఫామ్ ఆయిల్ సాగు తో రైతులకు లాభదాయకము అన్ని ఎర్రవల్లి మండల వ్యవసాయ అధికారి సురేష్ గౌడ్ అన్నారు, సోమవారం ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి గ్రామ రైతు వేదికలో ఫామ్ ఆయిల్ సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన పంటలలో ప్రస్తుతం మార్కెట్ ఉన్న పంట ఆయిల్ పామ్ మాత్రమే,ఆయిల్ కంపెనీలతో ఒప్పందం చేసుకుని సాగు చేసే పంట కనుకరైతు లు అమ్మడానికి కూడా ఇబ్బందులు కలగావు,ఫామ్ ఆయిల్ సాగు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలుగా ప్రోసాహం అందిస్తుంది,సబ్సిడీ కింద మొక్కలు డ్రిప్పు అందించడమే కాకుండా, నాలుగేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు కూడా ఇస్తుంది, దిగుబడి ప్రారంభమై ప్రారంభం అయ్యేలోపు అంతర్ పంటల ద్వారా సాగు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు,వరి పత్తి పంటలతో పోలిస్తే పెట్టుబడి కూడా తక్కగానే ఉంటుంది,అలాగే తక్కువ శ్రమతో అదిక లాభాలుసాధించే అవకాశం ఉంది,రైతులు సంప్రదాయ పంటల నుండి ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అధిక సబ్సిడీలతో పాటు గ్యారెంటీ ధర కల్పిస్తున్నందున దళారుల ప్రమేయం లేకుండా లాభాలు నేరుగా రైతులకే అందుతాయని తెలిపారు.

**దీర్ఘకాలిక భరోసా:**

ఆయిల్ పామ్ ఒకసారి నాటితే 25--30 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయాన్ని ఇస్తుందని,ఇది రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.

**ప్రాసెసింగ్ మిల్లు ఏర్పాటు:**

బీచుపల్లి వద్ద త్వరలోనే ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,దీనివల్ల కొనుగోలు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ (9515241250) సంప్రదించవలసినదిగా తెలిపారు,ఈ కార్యక్రమంలో: ఏఈఓ హిమబిందు,ప్రవల్లిక, నరేష్,రైతులు పాల్గొన్నారు



# ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజావాణి





### -ప్రజావాణి కార్యక్రమంలో (50) ఫిర్యాదులు
### -నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అర్జీలు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (50) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరిండెంట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రత కోసమే షీ టీమ్స్

### -మఫ్టిలో నిరంతరం నిఘా-సబ్ ఇన్స్పెక్టర్ రజిత
### -మహిళల రక్షణ కోసమే షీ టీమ్ -ఏ ఎస్ఐ విజయలక్ష్మి

**నాగర్ కర్నూల్ : 23 ఫిబ్రవరి ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని తెలకపల్లిమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన షి-టీమ్ అవగాహన సదస్సుకు సబ్-ఇన్స్పెక్టర్ రజిత ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు,యువతుల రక్షణ కోసమే షీ-టీమ్ఉన్నాయని మహిళల రక్షణ,భద్రత పోలీసు బాధ్యతలో భాగంగా జిల్లా పోలీస్ పరిధిలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని,పాఠశాల,కళాశాలలు,కార్యాలయాలు ముగిసే సమయానికి పాఠశాల, కళాశాల,బస్టాండ్ ప్రధాన కూడళ్లవద్ద ఎక్కువగా బాలికలు,మహిళలు ప్రయాణాలు చేసేసమయం లో వారిని ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారాఅని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల మాదిరిగా మఫ్టీలో ఉండి ప్రత్యేకనిఘా ఏర్పాటు చేశామన్నారు.

**మహిళల రక్షణ కోసమే షీ టీమ్:**
**-ఏ.ఎస్.ఐ విజయలక్ష్మి**

ఏ.ఎస్.ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని,జిల్లాలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,పోక్సో కేసు,గుడ్ టచ్, బ్యాడ్ టచ్,డ్రగ్స్,బాల్య వివాహాలు,మహిళా చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన ఉండాలనిసమస్య వచ్చినప్పుడు 8712657676 కు లేదా 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు. టీ సేఫ్ యాప్,మహిళల భద్రత,రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలతోచైతన్య




పరుస్తున్నామన్నారు.షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని,ఆన్లైన్, క్యూ ఆర్ కోడ్ వాట్సాప్ తోకూడా స్వీకరిస్తామని అన్నారు.ఎవరైనా వేధింపులు,అసభ్య ప్రవర్తన, మాట్లాడడంవంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా షిటీమ్ కు తెలియజేయాలని బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం షి టీమ్ ప్రధాన బాధ్యత అని మహిళల భద్రత కోసం 24 గంటలు సిద్దంగా ఉన్నామని,తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారమన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో షీ టీమ్ నెంబర్ 8712657676,వాట్సాప్ సందేశం లేదాడయల్ 100 కు కాల్ చేసి పోలీస్ సహాయాన్నిపొందాలన్నారు.కార్యక్రమంలో షి టీమ్ ఏ.ఎస్ఐవిజయలక్ష్మి కానిస్టేబుల్ వెంకట్ నాయక్,గాయత్రి భరోసా టీమ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పేరుతో వేధింపులు... జియో కార్యాలయ మేనేజర్‌పై మహిళ ఫిర్యాదు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి అసభ్యంగా మాట్లాడి వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఓ మహిళ జియో కార్యాలయ మేనేజర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన మహబూబ్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ మహిళ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించింది. ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం, ఈ నెల 2వ తేదీన మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో ఆమె తన అక్క కూతురితో కలిసి మెట్టుగడ్డ సమీపంలోని రిలయన్స్ జియో కార్యాలయానికి ఉద్యోగం కోసం వెళ్లింది. అక్కడ మేనేజర్‌గా పనిచేస్తున్న మధుకర్ రెడ్డిని కలిసినట్లు తెలిపింది.అతను ఈ నెల 21వ తేదీన శిక్షణకు రావాలని చెప్పడంతో, అదే రోజున ఉదయం 9 గంటలకు ఇద్దరూ కార్యాలయానికి వెళ్లినట్లు వివరించింది. అనంతరం మధుకర్ రెడ్డి ఆమెను ఒంటరిగా గదిలోకి పిలిచి, ఉద్యోగం ఇస్తానని చెప్పి ట్రైనర్‌గా పనిచేయాలా అని ప్రశ్నించినట్లు ఆరోపించింది. తరువాత బయట కలవాలని, తనతో చాటింగ్ చేయాలని, ఈ విషయం తన భర్తకు చెప్పొద్దని సూచించినట్లు తెలిపింది. అసభ్యంగా మాట్లాడి, అనుచితంగా ప్రవర్తిస్తూ శారీరక సంబంధం పెట్టుకోవాలని డిమాండ్ చేశాడని, విషయం ఎవరికి చెప్పినా తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొంది. భయంతో వెంటనే కార్యాలయం నుండి బయటకు వచ్చానని, తనపై జరిగిన వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# బూత్‌ల వద్ద బీఎల్‌ఏల నియామకం అత్యవసరం

### - ఓటర్ల జాబితా సవరణలో రాజకీయ పార్టీల సహకారం కోరిన కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ సర్వేను విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు తక్షణమే బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. బీఎల్‌ఏలు బూత్ స్థాయి అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలనలో పాల్గొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సహకరించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, భారత్ రాష్ట్ర సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ బూత్‌కు బీఎల్‌ఏలను నియమించడం ద్వారా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 65 శాతం ఎలక్టోరల్ రోల్ సవరణ సర్వే పూర్తి అయిందని, ప్రోజని మ్యాపింగ్ 64 శాతం పూర్తయిందని వెల్లడించారు. బీఎల్‌ఓలతో కలిసి ఎలక్టోరల్ మ్యాపింగ్, ప్రోజని మ్యాపింగ్ సర్వే కొనసాగుతోందని చెప్పారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీలు బీఎల్‌ఏలను నియమించి, చనిపోయిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల పేర్ల జాబితాను సమర్పించాలని సూచించారు. ఎలాంటి తప్పులు, అక్రమ తొలగింపులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు కూడా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధుల సూచనలు, అభిప్రాయాలను కలెక్టర్ స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్నికల జాబితాలో అక్రమ తొలగింపులు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించగా, కలెక్టర్ స్పందిస్తూ సవరణ ప్రక్రియ పూర్తిగా నియమావళి ప్రకారం పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి అనుమానాలకు తావు ఉండదని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లోపు అన్ని రాజకీయ పార్టీలు తమ బీఎల్‌ఏల జాబితాను అధికారులకు సమర్పించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

### మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ) :**

విద్యార్థినీలు మంచిగా చదువుకొని ఉద్యోగంలో స్థిరపడినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల కళాశాలలో మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షల సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యకు ప్రముఖ స్థానం ఉందని, విద్యావంతులకు మాత్రమే సమాజంలో గౌరవం కీర్తి ప్రతిష్టలు లభిస్తున్నాయని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులను విద్యావంతులం చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ రమ్య సౌజన్య, సీనియర్ జర్నలిస్ట్ దేవికా రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ యామిని, కౌన్సిలర్ లు చిమ్ముల లలిత, కుడుముల అస్మిత, లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.



# జెడ్పీటిసి--ఎంపిటిసి ఎన్నికల్లో ఒంటరిగానే బీఎస్పీ

**-స్థానిక సంస్థల ఎన్నికలపై బీఎస్పీ స్పష్టత**
**-చిన్నంబావి మండలంలో అంతటి నాగన్న పర్యటన**

చిన్నంబావి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)
బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల జోనల్ ఇన్చార్జి అంతటి నాగన్న కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి మండలంలో పలు గ్రామాల్లో సోమవారం పర్యటించారు. గ్రామీణ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పార్టీ విధానాలు, రాబోయే రాజకీయ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఎలాంటి రాజకీయ పొత్తులు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై రాజీ లేని పోరాటమే బీఎస్పీ లక్ష్యమని తెలిపారు.ప్రస్తుత పాలనలో పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాల అమలు పూర్తిగా విఫలమైందన్నారు. ఈ పరిస్థితులకు ప్రత్యామ్నాయంగా బీఎస్పీ మాత్రమే నిజమైన ప్రజాపక్ష రాజకీయ శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కోశాధికారి బంకలి దాసు, కొల్లాపూర్



నియోజకవర్గ ఇంచార్జ్ మునిస్వామి, అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామస్థాయి నుంచే పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బహుజన్ సమాజ్ పార్టీ ముందుకు సాగుతుందని నాయకులు తెలిపారు.

# మహిళల రక్షణ కోసం పోష్ చట్టం.. వాల్ పోస్టర్ రిలీజ్.



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో గోడ పత్రిక విడుదల చేశారు.. లైంగిక వేధింపుల నిరోధక చట్టం--2013 ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమల్లో తప్పని సరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ (×జజ- ×త్వతీఋ్రీ జశీఎజూశ్రీఝఅత్ జశీఎఎత్వవ) ఏర్పాటు చేయాలనితెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేటు సంస్థలు వెంటనే ఐసీసీ ఏర్పాటు చేసి, పూర్తి వివరాలను షీబాక్స్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ రాజేందర్ గౌడ్, ఐ=ఐూ పీడీ మొగులప్ప, సీడీపీఓ సరోజినీ, మహిళా సాధికారికత కేంద్రం జిల్లా సమన్వయకర్త నర్సింహులు , జెండర్ స్పెషలిస్ట్ అనిత, నరసింహ, డీసీపీవో కరిష్మ పాల్గొన్నారు.

# యాదవ ఆత్మబంధువులకు ఘన స్వాగతం పలుకుదాం

**అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్**

కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ): ఈనెల 26 అచ్చంపేట నియోజకవర్గం లోని పదిర మండల కేంద్రంలో శ్రీకృష్ణ భగవాన్ విగ్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేయుచున్న యాదవ ఆత్మ బంధువులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, నవీన్ యాదవ్ ఎమ్మెల్యే జూబ్లీహిల్స్. అనిల్ యాదవ్ ఎమ్మెల్సీ. జైపాల్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే. అంజయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే తోపాటు యాదవ మహాసభ ప్రతినిధులకు శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారి దేవరకొండ చౌరస్తా వద్ద ఘనంగా స్వాగతం పలకుదామని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బై కాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వం అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు శ్రీకృష్ణ భగవానుడి భగవద్గీత మార్గదర్శమని ఆయన పేర్కొన్నారు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అచ్చంపేట. కల్వకుర్తి. నాగర్ కర్నూల్ నియోజకవర్గాల నుండి యాదవ బంధుమిత్రులు భారీగా తరలిరావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈడ మోని లాల్ యాదవ్. కల్వకుర్తి. వంగూర్



మండలాల యాదవ మహాసభ అధ్యక్షులు రుక్కయ్య యాదవ్. ఈడమోని తిరుపతయ్య యాదవ్. యాదవ్ మహాసభ యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ తిరుపతయ్య యాదవ్. గౌరవ అధ్యక్షులు పుల్లయ్య యాదవ్. శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**ఇల్లులేని వారికి ఎమ్మెల్యే సహకారంతో గృహాలు మంజూరు చేయిస్తా**
**మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ) :**
పట్టణంలోని 7వ వార్డులో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రత్న మాల మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అండగా నిలుస్తుందని అన్నారు.అలాగే మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అర్హులైన వారందరికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఈ ఎస్ కవిత, వార్డ్ ఆఫీసర్ నాగేంద్ర ,మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ సామ బంగారి,కాలనీ వాసులు రావుల చెన్నకేశవులు, పంబాల అంజన్ కుమార్, పంబాల బాలరాజ్, రావుల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



# భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుల ఆందోళన..

**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**
ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో కోడేరు మండలంలోని తీగలపల్లి గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు నిర్వాసితులకు నష్టపరిహారాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బాధితులు సోమవారం రోజు కోడేరు మండల రెవెన్యూ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహ మాట్లాడుతూ ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో బంగారం పండే భూములను కోల్పోయి రైతులు నిర్వాసితులు నానా హరిగోశపడుతున్నారని వారికి ప్రభుత్వ పరంగా ఈనాటికి తగిన నష్టపరిహారాలను చెల్లించకుండా రెవెన్యూ శాఖ భూ సేకరణ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని నిర్లక్ష్యాలను విడనాడి భూ నిర్వాసితులకు భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారాలను చెల్లించాలని నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

